CPO-GPO HD No. A-7/RNP/HD-HYD GPO/0044/10-12
Annual Subscription: Rs. 60/- Single Copy: Rs. 5/-

# Tele Light

BSNLEU

*Publisher:* **J. SAMPATH RAO** *Editor:* **P. ASOKA BABU**

**House Journal of B.S.N.L. Employees Union, Andhra Pradesh Circle Branch**

**Vol. No. - I** **July 2010** **Issue - 10**

## జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 7.7.2010న హైదరాబాద్‌లో 'కన్వెన్షను'
## 'బిఎస్ఎన్ఎల్‌ను రక్షించండి'

7.7.2010న హైదరాబాద్‌లోని ఆస్మాన్ మహల్‌లో 'బిఎస్ఎన్ఎల్‌ను రక్షించండి' అనే అంశంపై అన్ని యూనియన్ల/అసోసియేషన్ల ఆధ్వర్యంలో జరిగిన కన్వెన్షను బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను ఆలోచింపజేసింది. దాదాపు 600 మంది ఉద్యోగులు ఈ కన్వెన్షనుకు హాజరయ్యారు. జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మరియు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు వి.ఎ.ఎన్. నంబూదిరి, బిఎస్ఎన్ఎల్ఇయు జాతీయ ప్రధాన కార్యదర్శి కా॥ పి. అభిమన్యు, సంచారనిగం ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కా॥ జి.ఎల్. జోగి, అఖిల భారత బిఎస్ఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కా॥ ప్రహ్లాదరాయ్, బిఎస్ఎన్ఎల్ఇయు జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి కా॥ పి. అశోకబాబు మొదలైన అనేకమంది జాతీయ నాయకులు ఈ కన్వెన్షన్‌లో పాల్గొన్నారు. ఈ కన్వెన్షన్‌కు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ కా॥ జె. సంపత్‌రావు అధ్యక్షత వహించారు.

నాలుగు గంటలపాటు సాగిన ఈ కన్వెన్షనులో పాల్గొన్న ఉద్యోగులందరూ జాతీయ నాయకులు చెప్పిన అంశాలను కూలంకషంగా విన్నారు. దేశవ్యాప్తంగా కన్వెన్షన్లు జరపాలన్న జెఎసి నిర్ణయం ప్రకారం జాతీయ స్థాయిలో మొదటిసారిగా ఇటువంటి కన్వెన్షను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసినందుకు అందరూ జెఎసిని అభినందించారు. చర్చల అనంతరం కన్వెన్షను ఏకగ్రీవంగా ఈక్రింది నిర్ణయాలు తీసుకుంది.

విదేశీ, స్వదేశీ బడా పెట్టుబడిదారుల ఒత్తికి లొంగి బిఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటుపరం చేసే కుట్రలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను సదస్సు తీవ్రంగా ఖండించింది. మేనేజ్‌మెంటు స్థాయిలో ప్రధాన నిర్ణయాలను తీసుకొంటున్న ఐటిఎస్ అధికారులు బిఎస్ఎన్ఎల్‌లో గత 10 సం॥గా విలీనం కాకపోవడాన్ని సదస్సు గర్హించింది.

1) 3జి, బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ స్పెక్ట్రమ్ ఛార్జీల పేరుతో బిఎస్ఎన్ఎల్ నుండి వసూలు చేసిన 18700 కోట్లను వెంటనే తిరిగి బిఎస్ఎన్ఎల్‌కు చెల్లించాలని కన్వెన్షను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

2) హామీ ఇచ్చిన మేరకు కోటి లైన్ల పరికరాలు సమకూర్చుకోవడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి.

3) 1.1.2007కు ముందు బిఎస్ఎన్ఎల్‌లో రిటైరైన ఉద్యోగులకు పెన్షను ఐడిఏపై వెంటనే సవరించాలి.

4) అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలూ కేవలం బిఎస్ఎన్ఎల్/ఎంటిఎన్ఎల్ సర్వీసులనే వాడేలా ప్రభుత్వం ఆదేశించాలి.

5) డిపిఇ/ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 1.1.2007 నుండి బిఎస్ఎన్ఎల్‌లోని అందరు అధికారులకు/నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌తో 78.2% డి.ఎ. విలీనం వెంటనే చేయాలి.

6) బిఎస్ఎన్ఎల్‌లో విఆర్ఎస్ ప్రతిపాదనను వెంటనే విరమించాలి. బిఎస్ఎన్ఎల్‌లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనను వెంటనే విరమించాలి.

7) బిఎస్ఎన్ఎల్ ఆర్థిక పటిష్టత కోసం తగిన చర్యలు తీసుకోవాలి.

దేశంలోని ప్రజాస్వామ్యవాదులు, దేశ పరిరక్షణను, దేశభద్రతను దృష్టిలో ఉంచుకొని బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోవటం కోసం జరిగే పోరాటాలకు మద్దతు పలుకవలసిందిగా కన్వెన్షను విజ్ఞప్తి చేసింది.

# రాబోయే నేషనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించడం కోసం బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతిపాదించిన అంశాలు

### 1. జెపిఏ పార్ట్-2 పరీక్షా ఫలితాలను పునః పరిశీలించి గ్రేస్ మార్కులను కలపాలి

జెఏఓ పార్ట్-2 40%, 10% పరీక్షలు దేశవ్యాపితంగా అనేక సంవత్సరాల తర్వాత ఇటీవలనే జరిగాయి. ఈ పరీక్ష ఫలితాల తర్వాత కూడా అనేక ఖాళీలు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. ఈ ఫలితాలలో ఉత్తీర్ణతా శాతం చాలా తక్కువగా వుంది. ప్రశ్నాపత్రాలలో ప్రశ్నలు తప్పుగా ఇవ్వడం మరియు సిలబస్‌లో లేని అంశాలను ఇవ్వడం మూలంగానే ఉత్తీర్ణతా శాతం తక్కువగా వుందని బిఎస్ ఎన్ఎల్ఇయు భావిస్తోంది. టిటిఏ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పరీక్షలో ఫెయిలైన అభ్యర్థులకు మేనేజ్‌మెంట్ 10% గ్రేస్ మార్కులను కలిపింది. ఇదేవిధంగా జెఏఓ 40%, 10% పరీక్షా ఫలితాలలో సైతం 10% నుండి 15% గ్రేస్ మార్కులను కలిపి భర్తీకాని పోస్టులను భర్తీ అయ్యేలా చూడాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కోరుతోంది.

### 2. 1.1.2007 తర్వాత బిఎస్ఎన్ఎల్‌లో నియమించబడ్డ నాన్ ఎగ్జిక్యూటివ్‌ల జీతభత్యాలు వేతన సవరణ తర్వాత తగ్గిన అంశం

వేతన సవరణ ఉత్తర్వులలో 1.1.2007 తర్వాత బిఎస్ఎన్ఎల్‌లో నియమించబడ్డ నాన్ ఎగ్జిక్యూటివ్‌ల జీతభత్యాలు తగ్గిన పక్షంలో ఆ తగ్గిన జీతాన్ని 'పర్సనల్ పే'గా పరిగణిస్తామని (పేరా 2.2లో) పేర్కొనబడింది. అయితే ఈ పేరా 2.2.లో ఉద్యోగంలో చేరిన తేదీకి జీతం తగ్గిన పక్షంలో అని వుంది. కొంతమంది ఉద్యోగులకు, ఉద్యోగంలో చేరిన తేదీన కాకుండా, ఆ తరువాత సవరించబడ్డ వేతనాలలో తగ్గుదల కన్పిస్తోంది. కొంతమంది అధికారులు ఈ వేతనాల తగ్గుదలని పర్సనల్ పేగా పరిగణించకుండా అడ్డుకుంటున్నారు. కనుక ఈ విషయంలో తగు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.

### 3. 1.1.2007 తర్వాత నియమించబడ్డ ఉద్యోగులకు వేతన సవరణలో అరియర్స్ రికవరీ (నెగిటివ్ అరియర్స్) రాకుండా చూడాలి

1.1.2007 తర్వాత బిఎస్ఎన్ఎల్‌లో నియమించబడ్డ ఉద్యోగులకు వేతన సవరణ ఉత్తర్వుల వల్ల నెగిటివ్ అరియర్స్ వచ్చి రికవరీ పడుతోంది. ఈ ఉద్యోగులకు శాలరీ అడ్వాన్సు కూడా చెల్లించారు. ఈ ఉద్యోగులకు గతంలో వచ్చిన జీతభత్యాల కన్నా, సవరించిన వేతనాలు తక్కువగా వస్తున్నాయి. అయితే వేతన సవరణ ఉత్తర్వుల లోని పేరా 2.2. ప్రకారం ఈ తగ్గిన జీతాన్ని 'పర్సనల్ పే'గా పరిగణించి, భవిష్యత్తులో వచ్చే ఇంక్రిమెంట్లలో సరిచేయవలసి వచ్చేది. జీతంలో తగ్గుదల మూలంగా అరియర్స్ రాకపోగా, రికవరీ ప్రమాదాన్ని ఈ ఉద్యోగులు ఎదుర్కొంటున్నారు. కనుక ఏ ఉద్యోగికి కూడా రికవరీ జరుగకుండా చూడాలని, తగ్గిన జీతాన్ని 'పర్సనల్ పే'గా పరిగణించి, వారికి న్యాయం చేయాలని యూనియన్ కోరుతోంది.

### 4. బిఎస్ఎన్ఎల్ మెడికల్ పాలసీ రివ్యూ

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నిరంతర డిమాండ్ వల్ల, మెడికల్ పాలసీలోని కొన్ని లోపాల వల్ల బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులని నివారించడానికిగానూ, మెడికల్ పాలసీని రివ్యూ చేయడానికి ఒక కమిటీ నియమించబడింది. అయితే ఈ కమిటీ ఛైర్మన్ అహంకారపూరిత ధోరణి వల్ల కమిటీ ఏర్పాటులోని ఉద్దేశ్యాలు నెరవేరలేదు. ఈ కమిటీలోని యూనియన్ ప్రతినిధులు హాజరు కాకుండానే కమిటీ సమావేశం నిర్వహించి, ఓటింగు పద్ధతిలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు తెలియవచ్చింది. యూనియన్ ప్రతినిధులు లేకుండానే తీసుకున్న నిర్ణయాలు న్యాయబద్ధంగా ఎలా వుంటాయో ఆలోచించాల్సి వుంది. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ఇయు 5.11.09, 6.11.09, 18.2.2010 తేదీలలో సిఎమ్‌డి, బిఎస్ఎన్ఎల్‌కు వ్రాసిన లేఖలు పరిశీలించాల్సి వుండగా, యూనియన్‌కు ఎలాంటి ప్రత్యుత్తరం లేదు. ఈ నేపథ్యంలో 16.4.2010న మెడికల్ పాలసీకి కొన్ని మార్పుల్ని చేస్తూ మేనేజ్‌మెంట్ ఉత్తర్వులు ఏకపక్షంగా ఇచ్చింది. కనుక ఉద్యోగుల ఇబ్బందుల్ని దృష్టిలో వుంచుకొని కొత్తగా మెడికల్ పాలసీని రివ్యూ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

### 5. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు ఇచ్చిన ఉచిత టెలిఫోన్‌లను ఎంటిఎన్ఎల్ డిస్కనెక్ట్ చేసిన అంశం

బిఎస్ఎన్ఎల్ తన ఉద్యోగులకు కన్సెషనల్ టెలిఫోను సౌకర్యం కల్పించింది. ఇదే విధంగా ఎంటిఎన్ఎల్ పరిధిలో పనిచేసే బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు కూడా టెలిఫోన్ సౌకర్యం కల్పించారు. అయితే ఎంటిఎన్ఎల్ బిల్లులు చెల్లించలేదనే సాకుతో అనేకమంది ఉద్యోగుల టెలిఫోన్లను డిస్కనెక్ట్ చేసింది. ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించాల్సిందిగా యూనియన్ డిమాండ్ చేస్తోంది.

### 6. 1.1.2007 నుండి 68.8% ఐడిఏకి బదులుగా 78.2% ఐడిఏ మెర్జరు ఇవ్వాలి

ప్రభుత్వం మరియు డిపిఇ 1.1.2007 నుండి 78.2% ఐడిఎ మెర్జరు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశాయి. అయితే బిఎస్ఎన్ఎల్ 68.8% ఐడిఏ మెర్జరు మాత్రమే ఇచ్చింది. 20.4.10న జరిగిన సమ్మె సందర్భంగా గౌరవనీయ కమ్యూ నికేషన్ల మంత్రి ఇచ్చిన హామీ మేరకు యూనియన్లతో మేనేజ్‌మెంట్ 78.2% ఐడిఏ విలీనం అంశం చర్చించాల్సి వుంది. ఒకటిన్నర నెలలు గడిచినా మేనేజ్‌మెంటులో ఎలాంటి స్పందన లేదు. ఈ అంశంపై మేనేజ్‌మెంటు వెంటనే స్పందించి 78.2% ఐడిఏ విలీనంపై వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

### 7. అఫిషియేటింగ్ జెటిఓలకు జెటిఓ స్కేలు ఇవ్వాలి

క్వాలిఫై అయిన ఉద్యోగులందరికీ జెటిఓ ట్రైనింగ్ ఇచ్చి, అఫిషియేటింగ్ జెటిఓలుగా నియమించారు. వీరి వేతనాన్ని ఎఫ్.ఆర్.-35 ప్రకారం నియంత్రించారు. అయితే సిఎటి-ఎర్నాకుళం అఫిషియేటింగ్ జెటిఓలందరికీ, జెటిఓ పే స్కేలు ఇవ్వాలని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును కేవలం కేరళ సర్కిల్‌కు మాత్రమే వర్తింపజేశారు. రాజ్యాంగ సూత్రాల ప్రకారం ఒకేరకమైన ఉద్యోగులకు ఒకే విధమైన బెనిఫిట్స్ వర్తింపజేయాల్సి వుంటుంది. దీని ఆధారంగా ఎర్నాకుళం సిఎటి తీర్పు ప్రకారం కేరళ సర్కిల్‌తో పాటు ఇతర సర్కిళ్ళలోని అఫిషియేటింగ్ జెటిఓలకు జెటిఓ పే స్కేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

### 8. ఎఫ్ఆర్ రూల్సును అనుసరించి విధించిన పెనాల్టీలను రద్దు చేయాలి

బిఎస్ఎన్ఎల్‌గా రూపాంతరం చెందిన తర్వాత ప్రభుత్వరంగ సంస్థగా ప్రత్యేకమైన కాండక్టు రూల్స్‌ను 2006 లో రూపొందించారు. ఏ రకమైన పెనాల్టీలయినా ఉద్యోగులపై ప్రయోగించబోయే ముందు బిఎస్ఎన్ఎల్ కాండక్టు రూల్సునే పాటించాల్సి వుంది. 2006లో బిఎస్ఎన్ఎల్ కాండక్ట్ రూల్సులో 'నో వర్క్ నో పే' రూలు లేదు. కనుక 'డయస్‌నాన్', 'బ్రేక్ ఇన్ సర్వీసు' లాంటి పెనాల్టీలను ఎఫ్.ఆర్. 17 & ఎఫ్.ఆర్. 17ఎ ప్రకారం విధించకుండా, ఇదివరకే ఇచ్చిన ఇలాంటి పెనాల్టీలను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

### 9. ప్రతిపాదించిన 'స్టాఫ్‌నామ్స్'ను ఉపసంహరించాలి. యూనియన్‌తో చర్చించిన తర్వాతనే 'స్టాఫ్‌నామ్స్'ని అమలుచేయాలి

బిఎస్ఎన్ఎల్ కార్పొరేట్ ఆఫీసు ఉత్తర్వు నెం. 4-01/2010-రిస్ట్రక్చరింగ్, తేది 23.4.2010 ద్వారా నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు 'స్టాఫ్‌నామ్స్'ని ప్రతిపాదించింది. వీటి ద్వారా ఉద్యోగులు ఎక్కువగా వున్నారన్న భావనను కలిగించే ప్రయత్నం చేస్తోంది. కనుక ఈ ప్రతిపాదనల్ని వెంటనే ఉపసంహరించుకొని, యూనియన్‌తో చర్చలు జరిపి ఆ తరువాతనే అమలు చేయాలి.

### 10. అనామలీ కమిటీ రిపోర్టును వెంటనే అమలుచేయాలి

నేషనల్ కౌన్సిల్‌లోని నిర్ణయాన్ని అనుసరించి శ్రీ పి.కె. మిశ్ర డిజిఎం (ఎస్టాబ్లిష్‌మెంట్) అధ్యక్షులుగా 2000 సంవత్సరంలో జరిగిన వేతన సవరణ సందర్భంగా ఏర్పడిన అనామలీలను పరిష్కరించడానికి ఒక కమిటీ ఏర్పడింది. అనేకదఫాల చర్చల అనంతరం 9.12.2009న ఈ కమిటీ అనామలీలను 'పర్సనల్ పే' రూపంలో తొలగించడానికి అంగీకారం కుదిరింది. రిపోర్టు ఇచ్చి ఆరునెలలు జరిగినా ఈ విషయమై ఇంతవరకు ఉత్తర్వులు ఇవ్వలేదు. కనుక కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలి.

### 11. బిఎస్ఎన్ఎల్‌లో రిటైరవుతున్న ఉద్యోగులకు పెన్షను శాంక్షను చేయడంలో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించాలి

అనేక సర్కిళ్ళలో రిటైరవుతున్న ఉద్యోగుల

గ్రాట్యుటీ, కమ్యుటేషన్, పెన్షను మంజూరు చేయడంలో విపరీతమైన ఆలస్యం జరుగుతోంది. వారు తమ పెన్షనరీ బెనిఫిట్ల కోసం ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. దీన్ని నివారించడం కోసం రిటైరవుతున్న తేదీ రోజే వారి పెన్షను, ఇతర బెనిఫిట్లకు సంబంధించిన చెల్లింపులు జరిగేలాగు చూడాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

### *12. రిక్రూట్‌మెంట్ రూల్సు పై రెవ్యూ*

వివిధ నాన్ ఎగ్జిక్యూటివ్ మరియు ఎగ్జిక్యూటివ్ క్యాడర్లకు రిక్రూట్‌మెంట్ రూల్సులో నిర్ణీత విద్యార్హతలు లేని, ఉద్యోగి ఆ క్యాడర్ ప్రమోషన్ పరీక్ష రాయడానికి అనర్హుడిగా పేర్కొంటూ నిర్ణయించబడ్డాయి. ఈ విద్యార్హతలు సడలించకుండానే, నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులందరినీ విద్యార్హతతో సంబంధం లేకుండానే ప్రమోషన్ పరీక్ష రాయడానికి అనుమతించాలి. తద్వారా ఉద్యోగి పరీక్ష రాయడానికి తగు విధంగా తయారుకావడానికి అవకాశం కల్గుతుంది. వివిధ కారణాలతో పరీక్షలు నిర్ణీత వ్యవధిలో నిర్వహించబడటం లేదు. ఉద్యోగులకు పరీక్షలు వ్రాయడానికి నిర్ధారించబడిన వయోపరిమితి కూడా దాటిపోతోంది కనుక ఈ మేరకు రిక్రూట్‌మెంట్ రూల్సులో తగు మార్పులు చేయవలసిందిగా కోరుతున్నాం.

### *13. నాన్ ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసీ ఉత్తర్వులు - సవరణల ఆవశ్యకత*

23.3.2010న బిఎస్ఎన్ఎల్ కార్పొరేట్ ఆఫీసు ఉత్తర్వు నెం. 27-7/2008-టి.ఇ.-2 ద్వారా జారీ చేయబడ్డ నాన్ ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసీలో 30.10.08న యూనియన్‌తో కుదిరిన ఒప్పందం ప్రకారం క్రింది మార్పులు జరగాల్సి వుంది.

అ) ప్రమోషన్ పొందినపుడు జరిగే పే ఫిక్సేషను ప్రమోషన్ పొందిన తేదీ నుండిగానీ లేదా ఇంక్రిమెంటు తేదీ నుండిగానీ తీసుకొనే విధంగా ఆప్షను సౌకర్యం.

ఆ) ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4 స్కీములోనే ఉండేలాగు ఆప్షను ఇచ్చిన ఉద్యోగులకు రిటైరయ్యే ఒక సంవత్సరం ముందు ఇచ్చే ఒక ఇంక్రిమెంటు 23.3.2010 తర్వాత కూడా కొనసాగించాలి. ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఎసిపి స్కీములో కొనసాగే ఉద్యోగులకు ఈ స్కీములకు బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు చేసిన ఇతర కన్సెషనులను 1.10.2000 తర్వాత మరియు 23.3.2010 తర్వాత కూడా కొనసాగించాలి.

ఇ) రీస్ట్రక్చర్డ్ క్యాడర్ ప్రమోషన్లుగానీ, హయ్యర్ స్కేలుకు ప్లేస్‌మెంటుగానీ పొందినపుడు దానిని పోస్ట్ బేస్డ్ ప్రమోషన్‌గా పరిగణించాలి.

ఈ) 1.10.2000 తరువాత వచ్చిన పోస్ట్ బేస్డ్ ప్రమోషనును కొత్త ప్రమోషను పాలసీలో నాల్గు ప్రమోషన్లలో ఒకటిగా పరిగణించరాదు.

ఉ) ఎన్ఇపిపిలో మొదటి అప్‌గ్రెడేషన్ పొందటం కోసం, ఇదివరకే పొందిన ప్రమోషనును వదులుకొని, కొత్త ప్రమోషన్ పాలసీకి ఆప్షను ఇచ్చిన ఉద్యోగికి ఇదివరకటి స్కేలు నుండే అప్‌గ్రెడేషన్ కల్పించాలి. (ఉదాహరణకు 2005లో ఎన్ఇ-7 నుండి ఎన్ఇ-9కు ప్రమోషన్ పొందిన సీనియర్ టిఓఎ, అతని ప్రమోషనును వదులుకొని, 1.10.2004 నుండి ఎన్ఇపిపిలో మొదటి అప్‌గ్రెడేషన్ పొందిన పక్షంలో ఆ ఉద్యోగికి 1.10.2004 నుండి ఎన్ఇ 9 స్కేలునే కొనసాగించాలి. 'పే స్కేలును తగ్గించడం లేదా తక్కువ స్కేలు' ఉద్యోగి పొందటం అన్నది కేవలం 'శిక్ష విధించడం'లాంటి ఉత్తర్వుల వల్లనే అమలు చేయాలి.

ఊ) ఇదివరకే వచ్చిన ప్రమోషన్‌ను వదులుకొని, కొత్త ప్రమోషన్ పాలసీ ప్రకారం ప్రమోషన్ పొందటానికి ఉద్యోగి నుండి ఉత్తర్వులలోని పేరా 6-4 ప్రకారం తీసుకోవాల్సిన ఆప్షను ఫారాన్ని స్క్రీనింగు కమిటీ ఆ ఉద్యోగి ప్రమోషన్‌కు అర్హుడే అని ప్రకటించిన తరువాతనే తీసుకోవాలి. లేని పక్షంలో ఆ ఉద్యోగి పాత ప్రమోషన్‌ను వదులుకొన్న తర్వాత కొత్త ప్రమోషన్ పాలసీలో స్క్రీనింగ్ కమిటీ ప్రమోషన్ తిరస్కరిస్తే రెండు విధాలుగా నష్టపోవాల్సి వస్తుంది.

ఎ) 23.3.2010న ఇచ్చిన నాన్ ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసీలో అనేక మార్పులు చేర్పులు చేయాల్సి వున్నందువల్ల, ఈ ఉత్తర్వులపై క్లారిఫికేషన్లు ఇచ్చిన తర్వాత ఉద్యోగులందరికీ తిరిగి ఆప్షను ఇచ్చే అవకాశం కల్పించాలి.

### *14. 1.10.2000 కంటే ముందు ప్రమోషన్ పొంది, ఆ ఉద్యోగి ఇంక్రిమెంటు 1.10.2000 తర్వాత ఉన్న పక్షంలో ఆ ఉద్యోగి ఇంక్రిమెంటు తేదీ నుండి ఆప్షను ఇచ్చే సౌకర్యం కల్పించాలి*

ప్రమోషను పొందిన తేదీన సిడిఏ స్కేలులో వుండి,

ఇంక్రిమెంటు పొందిన తేదీకి ఐడిఏ స్కేలులో వుంటున్న కారణంగా ఈ రకమైన ఆప్షను ఇవ్వటం చెల్లదని డిపిఇ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఉత్తర్వులను డిఓటి అన్ని డిఓటి సెల్సుకి పంపించింది. ఈ ఉత్తర్వులను డిఓటి సెల్సు అన్నీ అమలు చేస్తున్నాయి. అయితే కార్పొరేషనుగా రూపాంతరం చెందేటపుడు ఇచ్చిన హామీకి ఇది విరుద్ధంగా వుంది కనుక ఆప్షను ఇచ్చే అవకాశాన్ని పునరుద్ధరించాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

## *15. సీనియర్ టిఓఏ క్యాడర్‌కు స్క్రీనింగు పరీక్ష నిర్వహించాలి*

సీనియర్ టిఓఏ క్యాడర్‌కు స్క్రీనింగు పరీక్ష 2007 సంవత్సరం నుండి నిర్వహింపబడలేదు. 3.2.2001 కంటే ముందే టిఓఏగా నియామకం పొంది స్క్రీనింగు పరీక్షలో ఉత్తీర్ణత పొందనివారు, మరియు 3.2.2001 తర్వాత కారుణ్య నియామకాలు పొందినవారు సీనియర్ టిఓఏ కావడానికి కావాల్సిన అన్ని అర్హతలు వుండి కూడా పరీక్ష జరగనందువల్ల సీనియర్ టిఓఏ ప్రమోషన్ పొందలేకున్నారు.

కార్పొరేట్ ఆఫీసు 8.12.2008న ఉత్తర్వు నెం. 15-1/2008-టి.ఇ-2 ద్వారా సీనియర్ టిఓఏలకు నార్మ్సు నిర్ణయించబడిన కారణంగా, డీలింకింగ్ కోసం 15-6/96, టి.ఇ.-2 తేది 23.12.1997 ఇచ్చిన ఉత్తర్వులు చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. ఈ విషయంపై కొన్ని సర్కిళ్ళు క్లారిఫికేషన్లు అడిగాయి. కనుక వెంటనే సీనియర్ టిఓఏ పరీక్ష నిర్వహించబడేలా క్లారిఫికేషన్లు మరియు ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## *16. సమగ్రమైన, దీర్ఘకాలిక పరికరాల కొనుగోలు విధానం అమలుచేయాలి*

సమగ్రమైన పరికరాల కొనుగోలు విధానం లేని కారణంగా, టెలికాం రంగంలోని పోటీ ప్రపంచంలో బిఎస్ఎన్ఎల్ అభివృద్ధి కుంటుపడుతోంది. వైర్‌లెస్ రంగంలో తన స్థానాన్ని నిలబెట్టుకోవడం కోసం తగిన విధానాలను రూపొందించాల్సి వుంది.

లాండ్‌లైన్ల రంగంలో అభివృద్ధి కుంటుపడి, మరీ ముఖ్యంగా వెనకబడిపోయి వున్నాం. దీనికి ప్రధాన కారణం తగిన కేబుల్ పెయిర్‌లు లేకపోవడం, కార్పొరేటు ఆఫీసు ఆదేశాల కారణంగానే కేబుల్ కొనుగోలు లేదని వార్తలు వస్తున్నాయి. ఈ కారణంగా అసలే అంతంత మాత్రంగా వున్న లాండ్‌లైన్ అభివృద్ధి కుంటుపడుతోంది.

వినియోగదారుల డిమాండ్‌ను కేవలం కొద్ది గంటలలోనే నెరవేర్చేందుకు అవసరమైన సమగ్ర, దీర్ఘకాలిక పరికరాల కొనుగోలు విధానాలను తక్షణం రూపొందించాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

## *17. అధికార భాషాసెల్‌లో పనిచేసే ఉద్యోగులకు పే స్కేలురివిజను వెంటనే చేయాలి*

జూనియర్ రాజ భాషాధికారి మరియు సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్లకు పే స్కేలు రివిజను సంవత్సరకాలంగా బిఎస్ఎన్ఎల్‌లో పెండింగ్‌లో వుంది. అధికారులకు, నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు కూడా వేతన సవరణ పూర్తయినా వీరి పే స్కేలు రివిజను పూర్తి కాలేదు. అధికార భాష అమలును పర్యవేక్షించే పార్లమెంటరీ కమిటీ మరియు కొంతమంది పార్లమెంటు సభ్యులు ఈ విషయంపై మేనేజ్‌మెంట్‌కు గుర్తు కూడా చేశారు.

బిఎస్ఎన్ఎల్‌లో విలీనం కాక పూర్వం రాజ భాషాధికారి డిఓటిలో 6500 పే స్కేలులో వున్నారు. తదనుగుణంగా రాజ భాషాధికారి పే స్కేలు 9850గా రివిజను అయింది. అయితే డిఓటిలోని రాజ భాషాధికారులకు 8000 పే స్కేలు ఇస్తున్నారు కనుక బిఎస్ఎన్ఎల్‌లోని రాజ భాషాధికారులకు కూడా ఇదే విధమైన పే స్కేలు అమలు చేయాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

## *18. సిడిఆర్ బిల్లింగ్ వ్యవస్థలో లోపాలు- నివారణకు తీసుకోవాల్సిన చర్యలు*

బిఎస్ఎన్ఎల్‌లో సిడిఆర్ సిస్టమ్ అమలు చేయబడుతోంది. 1200 కోట్ల కాంట్రాక్టు మొత్తానికి టాటా కన్సెల్టన్సీ సర్వీసెస్ ఈ సిడిఆర్ ప్రాజెక్టును నిర్వహిస్తోంది. అయితే సిడిఆర్ ప్రాజెక్టు అమలు చేయటంలో ఎదురవుతున్న క్రింద పేర్కొన్న సమస్యలను సరిగా పరిష్కరించని కారణంగా క్రిందిస్థాయిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

**1) ఫిక్స్‌డ్ వైర్‌లెస్ (WLL):** సిడిఆర్ ప్రాజెక్టు ప్రారంభించేటపుడు లాండ్‌లైన్, విల్ మరియు బ్రాడ్‌బ్యాండ్

సర్వీసులన్నీ సిడిఆర్ సిస్టమ్ ద్వారానే పనిచేయించవచ్చని పేర్కొన్నారు. కానీ విల్ సర్వీసులు సిడిఆర్ ద్వారా పని చేయవని, విల్ సర్వీసులను డాట్ సాఫ్ట్ ద్వారానే ఆపరేట్ చేయాలని తెలుస్తోంది. లాండ్ లైన్ మరియు విల్ సర్వీసులు ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటాయి. ఎక్కడైనా లాండ్‌లైన్ సర్వీసుకు అవకాశం లేని పక్షంలో విల్ ద్వారా కనెక్షన్ ఇవ్వవలసి వుంటుంది. లాండ్‌లైన్‌ను తాత్కాలికంగా విల్ మార్చడం అన్నది సాధారణ ప్రక్రియ. బిఎస్ఎన్ఎల్‌లో సిడిఆర్ సిస్టమ్ పూర్తిస్థాయిలో అమలైన పక్షంలో బిల్లుల పేమెంట్ జరిగే ప్రతిచోట రెండు కంప్యూటర్లు పెట్టి, రెండు విధాలుగా సిస్టమ్ పని చేయవలసి వుంటుంది. ఇది కష్టతరమైన పనిగా మారుతుంది.

**2) రెవెన్యూ అస్యూరెన్స్ మాడ్యూల్:** సిడిఆర్ సిస్టమ్‌లో మొత్తం బిల్లింగ్ వ్యవస్థ అంతా స్విచ్‌రూమ్‌లో రికార్డు అయ్యే సిడిఆర్‌ల ఆధారంగా జరుగుతుంది. మీటరు రీడింగ్‌లపై ఆధారపడి జరుగదు. అయితే మొత్తం 'డాటా' అంతా సిడిఆర్‌లో రికార్డు అయిందా? లేదా? అని వెరిఫై చేసే వ్యవస్థ దీనిలో లేదు. వినియోగదారుడు చేసిన/వాడిన కాల్స్ అన్నీ ఇందులో రికార్డు అయ్యాయా లేదా అని వెరిఫై చేసుకునే వ్యవస్థ ఇందులో లేదు.

**3) బిల్లింగ్‌లో లోటుపాట్లు:** బిల్లింగ్ వ్యవస్థపై ఎలాంటి కంప్లైంట్లు వున్నా, సంబంధిత ఎస్ఎస్ఏలు టాటా కన్సల్టెన్సీకి కంప్లైంట్ చేయాలని తెలుస్తోంది. బిల్లులని సరిచేయడానికి సంబంధిత ఎస్ఎస్ఏకి ఎలాంటి అవకాశం లేనట్లుగా తెలుస్తోంది. సిడిఆర్‌లోకి మార్చబడిన ఎస్ఎస్ఏలలో ఈ విషయమై అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుస్తోంది. వినియోగదారుల కంప్లైంట్లను పరిష్కరించడానికి టిసిఎస్ దాదాపు 20 రోజులకు పైగా సమయం తీసుకుంటోంది. ఇలా వినియోగదారుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే బిఎస్ఎన్ఎల్ తన వినియోగదారులను కోల్పోవడం ఖాయం.

**4) బిల్లులను సరియైన సమయానికి ఇవ్వకపోవడం:** సిడిఆర్ సిస్టమ్‌లోనికి మార్చబడిన అనేక ఎస్ఎస్ఎలలో ఫిబ్రవరి 2010 నుండి వివిధ సర్వీసులకు చెందిన బిల్లులు జారీ చేయబడటం లేదు. దీని మూలంగా రెవెన్యూ పరంగా నష్టమే కాకుండా, బకాయిలు ఎరిగి వినియోగదారుల్ని కోల్పోయే ప్రమాదం వుంది.

**5) వివిధ రకాల ప్లానుల అమలులో మరియు వినియోగదారులను ఏరియా ట్రాన్స్‌ఫర్ చేయటంలో ఆలస్యం:** కార్పొరేటు ఆఫీసు లేదా ఆయా సర్కిల్స్ ఇచ్చిన వివిధ రకాల ప్యాకేజీలను సిడిఆర్ సిస్టమ్ అనుగుణంగా తీసుకోకపోవడంలో జరుగుతున్న ఆలస్యం మూలంగా, ఈ ప్లాన్‌ల అమలులో ఆలస్యం జరుగుతోంది. అలాగే వినియోగదారుడు ఒక ఎక్ఛేంజ్ ఏరియా నుండి వేరొక ఎక్ఛేంజ్ ఏరియాకు ట్రాన్స్‌ఫర్ అవ్వాలన్నా సిడిఆర్ సిస్టమ్‌లో సరియైన వ్యవస్థ లేదు.

**6) బిఎస్ఎన్ఎల్ పోర్టల్‌లో జరుగుతున్న బిల్లుల చెల్లింపులు సిడిఆర్ సిస్టమ్‌లో రాకపోవడం:** బిఎస్ఎన్ఎల్ పోర్టల్‌లో జరుగుతున్న బిల్లుల చెల్లింపు వివరాలు సిడిఆర్ సిస్టమ్‌లో రావటం లేదని తెలుస్తోంది. దీనిమూలంగా వినియోగదారులు చెల్లింపులలో ఏదో అవకతవకలు జరిగాయన్న అయోమయానికి గురవుతున్నారు. కనుక ఈ సమస్యను వెంటనే సరిచేయాల్సిన అవసరం వుంది.

**7) లీజ్డ్ సర్క్యూట్లు మరియు ఇతర కొత్త సర్వీసుల బిల్లింగ్:** సిస్టమ్‌లో లీజ్డ్ సర్క్యూట్ సర్వీసులపై బిల్లింగ్ సౌకర్యం లేదని తెలుస్తోంది. డాట్ సాఫ్ట్‌లో వున్న కొన్ని అదనపు సౌకర్యాలు కూడా ఇందులో లేవని తెలుస్తోంది.

**8) సిడిఆర్‌లో రోజువారీ అవసరాలను తీర్చడంలో సైతం టిసిఎస్‌పై ఆధారపడటం:** సిడిఆర్ బిల్లింగ్ వ్యవస్థకు మారిన ఎస్ఎస్ఏలు రోజువారీ అవసరాలకు సైతం టిసిఎస్ పై ఆధారపడాల్సి వస్తోంది. వీటివల్ల ఎటి బిల్లింగ్ ఆ నెలలో ఎన్ని బిల్లులు ఇవ్వాలో, ఎన్ని ఇచ్చారో కూడా చెప్పలేకపోవడం గమనార్హం.

**9) బకాయి పడిన మొత్తాల బిల్లులు సిడిఆర్ వ్యవస్థలో ట్రాన్స్‌ఫర్ కాకపోవడం:** డిస్కనెక్ట్ అయిన ఫోన్ నెంబర్ల వినియోగదారులు కట్టాల్సిన బకాయి మొత్తాలు సిడిఆర్ సిస్టమ్‌లో ట్రాన్స్‌ఫర్ కావడం లేదు. కేవలం ప్రస్తుతం పనిచేస్తున్న టెలిఫోన్ నెంబర్లకు మాత్రమే బకాయి మొత్తాలు ట్రాన్స్‌ఫర్ అవుతున్నాయి. దీనివల్ల వినియోగదారులలో అసంతృప్తి పెరిగి, బిఎస్ఎన్ఎల్ సర్వీసులను రద్దు చేసుకునే ప్రమాదం వుంది.

## 19. నేషనల్/సర్కిల్/లోకల్ కౌన్సిళ్ళు ఎలా పని చేయాలో బిజినెస్ రూల్సు రూపొందించాలి

గత ఏడు సంవత్సరాలుగా బిఎస్ఎన్ఎల్‌లో వివిధ స్థాయిలలో కౌన్సిళ్ళు నడుస్తున్నాయి. ఈ కౌన్సిళ్ళ ఏర్పాటు పై మాత్రం బిఎస్ఎన్ఎల్ ఉత్తర్వులు జారీ చేసింది. డిఓటిలో ఉన్నప్పుడు ఏర్పాటైన నేషనల్ జెసిఎం తన వ్యవహారాలను ఎలా నడపాలో తగిన రూల్సు వున్నాయి. బిఎస్ఎన్ఎల్ కూడా వివిధ స్థాయిలలోని కౌన్సిళ్ళను ఎలా నడపాలో తగిన బిజినెస్ రూల్స్ రూపొందించాల్సి వుంది.

## 20. నాన్ ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసీలో అప్‌గ్రెడేషన్ పొందాలంటే వుండాల్సిన గ్రేడింగ్ వ్యవస్థను తొలగించాలి

నాన్ ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసీలో ఐడిఏ స్కేళ్ళలో అప్‌గ్రెడేషన్ పొందాలంటే పేరా 4.3లో ఈ క్రింది విధంగా గ్రేడింగ్ వుండాలని పేర్కొన్నారు.

1) ఎన్ఇ-1 నుండి ఎన్ఇ-2కు, ఎన్ఇ-2 నుండి ఎన్ఇ-3కు, ఎన్ఇ-3 నుండి ఎన్ఇ-4కు, ఎన్ఇ-4 నుండి ఎన్ఇ-5కు అప్‌గ్రెడేషన్ పొందాలంటే 4 యావరేజ్‌లు మాత్రమే వుండాలి.

2) ఎన్ఇ-5 నుండి ఎన్ఇ-6కు, ఎన్ఇ-6 నుండి ఎన్ఇ-7కు, ఎన్ఇ-7 నుండి ఎన్ఇ-8కు అప్‌గ్రెడేషన్ పొందాలంటే రెండు యావరేజ్‌లు మాత్రమే వుండాలి.

3) ఎన్ఇ-8 నుండి ఎన్ఇ-9కు, ఎన్ఇ-9 నుండి ఎన్ఇ-10కు, ఎన్ఇ-10 నుండి ఎన్ఇ-11కు అప్‌గ్రెడేషన్ పొందాలంటే ఒక యావరేజ్ మాత్రమే వుండాలి.

గతంలో అమలులో వున్న ఓటిబిపి/బిసిఆర్/ఎసిపి స్కీములలో వచ్చే ప్రమోషన్లు సీనియారిటీ కం ఫిట్‌నెస్ ఆధారంగా వచ్చేవి. ప్రమోషన్లు మెరిట్ పై ఆధారపడి పొందినపుడు మాత్రమే బెంచి మార్కు విధానం అమలులో వుండేది. ప్రమోషన్ పాలసీ ఒప్పందం ప్రకారం కూడా నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు ప్రమోషన్లు డిపిసి విధానంలో స్క్రీనింగ్ కమిటీ ద్వారా జరగాల్సి వుంది. ప్రస్తుతం అమలులో వున్న సాంవత్సరిక కాన్ఫిడెన్షియల్ రిపోర్టులలో కేవలం అడ్వర్స్ (వ్యతిరేకమైన) ఎంట్రీలు మాత్రమే ఉద్యోగులకు తెలియజేస్తారు. అయితే 'యావరేజి' అన్న ఎసిఆర్ ఎంట్రీ, వ్యతిరేకమైన ఎంట్రీ కాకపోవడంతో ఉద్యోగికి తెలియజేయరు. ఈ రకమైన గ్రేడింగ్ ఆధారిత అప్‌గ్రెడేషన్‌ను యూనియన్ ఇదివరకే వ్యతిరేకించింది. కనుక ఈ విధానాన్ని రద్దు చేసి గతంలో లాగానే సీనియారిటీ కం ఫిట్‌నెస్ విధానంలోనే అప్‌గ్రెడేషన్ కల్పించాలి.

## బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు 19, 20 & 21 జూన్ 2010 తేదీలలో సంగారెడ్డి పట్టణం, మెదక్ జిల్లాలో జరిగాయి. గత కార్యవర్గ సమావేశాలు 11-12 మార్చి 2010న ఏలూరులో జరిగాయి. 12.3.2010 నుండి 18.6.2010 వరకు సర్కిల్ యూనియన్ నిర్వహించిన కార్యకలాపాలపై సర్కిల్ కార్యదర్శి సమగ్రమైన, సవివర మైన నివేదికను సమర్పించారు.

పి&టి కార్మికోద్యమ నేత, 1991లో కా॥ ఓ.పి. గుప్తాను ఓడించిన నేత 19.5.2010న అమరులైన కా॥ మనిబోస్‌కు బిఎస్ఎన్ఎల్ఇయు సర్కిల్ కార్యవర్గం నివాళులు అర్పించింది. సమీక్షా కాలంలో అమరులైన యూనియన్ నాయకులకు, కార్మిక ప్రజా పోరాటాలలో, ప్రకృతి వైపరీత్యాలలో, టెర్రరిస్టు దాడులలో మరణించిన వారికి కార్యవర్గం నివాళులర్పించింది.

సమీక్షా కాలంలో యూనియన్ నిర్వహించిన/ పాల్గొన్న వివిధ పోరాట కార్యకలాపాలపై సర్కిల్ కార్య దర్శి నివేదిక సమర్పిస్తూ, ఈ కార్యక్రమాలను విజయ వంతం చేసిన ఉద్యోగులను అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ సర్కిల్ స్థాయిలో సర్వీసుల మెరుగు దలకై యూనియన్ పరంగా కృషి జరగాలనీ, అందుకు అవసరమైన పక్షంలో స్థానిక ఆందోళనలకు సైతం వెనకడుగు వేయరాదనీ సర్కిల్ కార్యదర్శి తన నివేదికలో పేర్కొన్నారు.

వేతన సవరణ ఉత్తర్వులు, ప్రమోషన్ పాలసీ ఉత్తర్వులు జారీకావడంలో విశేష కృషి చేసిన కేంద్ర

యూనియన్‌ను మరీ ముఖ్యంగా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ పి. అశోకబాబుగారి కృషిని రాష్ట్ర కార్యవర్గ సమావేశం శ్లాఘించింది.

వేతన అనామలీలపై త్వరగా ఉత్తర్వులు జారీ చేయబడేలా చూడాలని కేంద్ర యూనియన్‌ని రాష్ట్ర కార్యవర్గం కోరింది.

బిల్డింగ్ ఫండ్ కై డొనేషన్లు వసూలు చేయడంలో, జిల్లా కార్యదర్శులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు మరియు ఇతర ముఖ్యమైన యూనియన్ నాయకులు శ్రద్ధ వహించాలని కార్యవర్గం కోరింది.

జాతీయ యూనియన్లు/ఫెడరేషన్లు న్యూఢిల్లీలో 15 జులై 2010న జరిగే సమావేశాలలో తీసుకునే పోరాట కార్యక్రమాలలో పాల్గొనాలని సర్కిల్ కార్యవర్గం నిర్ణయించింది.

5వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌ను ఎదుర్కొనడానికి ఇప్పటి నుండే తయారుకావాలనీ, ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదనీ, ఈ సంవత్సరం డిసెంబరులోపు అన్ని బ్రాంచీలలో సమావేశాలు నిర్వహించి మనం సాధించిన విజయాలు ఉద్యోగులకు అర్థమయ్యేలాగు వివరించాలనీ, తద్వారా పాజిటివ్ ఓటును సాధించడం ద్వారానే 5వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో విజయం సాధించాలని రాష్ట్ర కార్యవర్గం అభిప్రాయపడింది.

21.6.2010న 'ప్రత్యామ్నాయ టెలికాం విధానం' అనే అంశంపై ఓపెన్ సెషన్ జరిగింది. సిఐటియు ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు కా॥ ఎస్. వీరయ్య, బిఎస్ఎన్ఎల్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ సిజిఎం శ్రీ టి.ఎన్. సుధీంద్రకుమార్, జి.ఎం. (హెచ్.ఆర్.) శ్రీ కె.వి. సుబ్బారావు మరియు మెదక్ జిల్లా జి.ఎం. శ్రీ కిరణ్‌కుమార్ ఈ సభలో పాల్గొని తమ అమూల్యమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యవర్గ సమావేశాలలో ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా తీసుకొనబడ్డాయి. అభినందనీయమైన ఏర్పాట్లు చేసిన మెదక్ జిల్లా బిఎస్ఎన్ఎల్ఇయు సభ్యులందరినీ సర్కిల్ యూనియన్ అభినందిస్తోంది.

## శ్యాం పెట్రోడా కమిటీ సిఫార్సుల పై అధ్యయనం కోసం కమిటీ

7.7.2010న జరిగిన టెలికాం కమీషన్ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ అభివృద్ధి కోసం శ్యాంపెట్రోడా కమిటీ చేసిన సిఫార్సుల అమలుపై చర్చ జరిగింది. ఈ సిఫార్సులపై మరింత అధ్యయనం చేయడానికి, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపడానికి డిపార్టుమెంటు ఆఫ్ టెలికాంలోని మెంబరు సర్వీసు అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయాలని టెలికాం కమీషను నిర్ణయించింది. ఈ కమిటీ తన సిఫార్సులను ఒక నెలలోపు సమర్పిస్తోంది.

ప్రధానమంత్రి సాంకేతిక సలహాదారు శ్రీ శ్యాం పెట్రోడా ఫిబ్రవరి 2010లో సమర్పించిన నివేదికలో బిఎస్ఎన్ఎల్‌లో 30% పెట్టుబడుల ఉపసంహరణ చేయాలనీ, లక్షమంది ఉద్యోగులను తగ్గించాలనీ, బిఎస్ఎన్ఎల్ ఛైర్మన్‌గా ఒక రాజకీయ నాయకుడిని నియమించాలనీ, బిఎస్ఎన్ఎల్ మేనేజింగ్ డైరెక్టరుగా ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం వున్నవారిని నియమించాలనీ, బిఎస్ ఎన్ఎల్ వద్ద వున్న భూమిని ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో అమ్మివేయాలనీ, బిఎస్ఎన్ఎల్ వద్ద వున్న కాపర్ కేబుల్‌ను ప్రైవేటు టెలికాం కంపెనీలకు ఇవ్వాలనీ, బిఎస్ఎన్ఎల్ బోర్డులో ప్రైవేటురంగం నుండి ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం వున్న వ్యక్తులను నియమించాలనీ తదితర వివాదాస్పద సిఫార్సులు చేశారు.

దీనిపై ఉద్యోగ సంఘాలు తమ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేయటంతో ప్రభుత్వం వెనక్కు తగ్గింది. అయితే అందుబాటులో వున్న లెక్కల ప్రకారం బిఎస్ఎన్ఎల్‌కు డిసెంబరు 2009 నాటికి 175 కోట్లు లాభం వుండగా వేతన సవరణ అరియర్సు వల్ల తొలిసారి నష్టాలు వస్తాయని అంటున్నారు. డిఓటి టెలికాం కమీషన్‌కు పంపిన అంతర్గత నోటు ప్రకారం, శ్యాం పెట్రోడా చేసిన సూచనలలో కొన్నింటిని అమలుచేసి, తద్వారా బిఎస్ఎన్ఎల్ మార్కెటు విలువను పెంచి, ఆ తర్వాత బిఎస్ఎన్ఎల్‌లో పెట్టుబడుల ఉపసంహరణ జరిగితే అప్పుడు ప్రభుత్వానికి ఎక్కువ మొత్తం లభిస్తుందని పేర్కొన్నట్లు పత్రికలలోని వార్తలు పేర్కొంటున్నాయి.

ఏది ఏమైనా బిఎస్ఎన్ఎల్‌లో పెట్టుబడుల వుపసంహరణ ప్రయత్నాలను తీవ్రంగా అడ్డుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కార్యవర్గ సమావేశాలలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాలు

## బిఎస్ఎన్ఎల్ సర్వీసుల పెరుగుదలకు కృషి-రాష్ట్రస్థాయి ఆందోళనకై పిలుపు

బిఎస్ఎన్ఎల్‌కు దేశవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు 5600 కోట్లు నష్టాలు వస్తాయనీ, ఇందులో ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌కే 846 కోట్లు నష్టాలు వస్తాయన్న వార్తలు వింటుంటే ఆవేదన కల్గుతోంది. టెలికాం రంగంలో పోటీని తట్టుకొని మార్కెట్‌లో ప్రైవేటు కంపెనీలు దూసుకెళుతుంటే బిఎస్ఎన్ఎల్ అధికారులు మాత్రం తమ ప్రయోజనాలే చూసుకుంటూ సంస్థని బలోపేతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

బిఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ సరిగా వుండటం లేదు. కాల్ డ్రాపౌట్స్ ఎక్కువగా వున్నాయి. బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌లో తరచుగా అంతరాయాలు ఏర్పడుతున్నాయి. పరికరాల దిగుమతులు లేని కారణంగా మోడెమ్స్ మరియు టెలిఫోన్ ఇన్స్ట్రుమెంట్స్ అందుబాటులో వుండటం లేదు. మనకు వున్న బంగారుగని లాంటి కేబుల్ నెట్‌వర్క్‌ను సరిగా మెయిన్‌టెయిన్ చేసి కాపాడుకోవాల్సి వుండగా, వాటిని నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. సిమ్‌కార్డులు/స్వాప్ సిమ్‌కార్డులు సరిగా లభించడంలేదు. రీఛార్జి కూపన్లు సరిగా లభించడంలేదు. డూప్లికేట్ రీఛార్జి కూపన్ల కారణంగా సంస్థ పై నమ్మకం సన్నగిల్లుతోంది. బిఎస్ఎన్ఎల్ టారిఫ్‌లను తయారుచేసే క్రమంలోనే ఆలస్యం జరుగుతోంది. పైగా ఈ టారిఫ్‌లను ప్రజలలోకి తీసుకెళ్ళడంలో మేనేజ్‌మెంట్లు, ఉద్యోగులు విఫలమవుతున్నారు. టారిఫ్ ప్లాన్లపై తయారుచేసిన బ్రోచర్లు అందుబాటులో లేకపోవడం/అందుబాటులో వున్నవి స్థానిక భాషలో లేకపోవడం/ఉన్న బ్రోచర్ల డిస్ట్రిబ్యూషన్ సరిగా లేకపోవడం లాంటి సమస్యలను సరి చేయాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నిసార్లు మేనేజ్‌మెంటు దృష్టికి తీసుకెళ్ళినా స్పందన సరిగా లేదు.

డి.ఇ. స్థాయిలో కేబుల్ నెట్‌వర్క్ మెయిన్‌టెనెన్స్‌కి ఒక కేబుల్ రిపేరు టీమ్‌ని ఏర్పాటుచేయాలని సర్కిల్ మేనేజ్‌మెంట్‌తో ఉత్తర్వులు ఇప్పించగల్గినా, క్రిందిస్థాయిలో అమలు జరగటంలేదు. ఇలా సర్వీసుల విషయంలో ఇంకా అనేక సమస్యలు వుండగా, ఉన్నతాధికారుల అవినీతి అత్యంత ప్రమాదస్థాయికి చేరింది. సర్వీసుల మెరుగుదలకై కృషి చేయాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ శాఖ నిర్ణయించి, వాటిపై కొంత సమాచారం సేకరించాలని ప్రయత్నించింది. సేకరించిన కొంత సమాచారంతోనే అధికారుల అవినీతి కోణాలు ఎన్నో బయటపడ్డాయి. రీఛార్జి కూపన్లను డూప్లికేటుగా ప్రింటు చేసి మార్కెట్‌లోకి విడుదల చేయడంలోనూ, రీఛార్జి సిడిల మాయంలోనూ, తప్పుడు సిమ్ అప్లికేషన్లను ఇచ్చి దానిపై కమీషన్లు తీసుకోవడంలోనూ కొంత మంది ఫ్రాంఛైజీలు, ఉన్నతాధికారులతో కుమ్మక్కై, అందినంత మేరకు బిఎస్ఎన్ఎల్‌ను దోచుకుంటున్నారని అర్థమయింది. దీనిపై సర్కిల్ యూనియన్, సర్కిల్ మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్ళింది. దీనిపై పోలీసు కేసు బుక్ అయ్యేలా చూడగలిగాం. అయితే మేనేజ్‌మెంటు స్పందన అవినీతి వ్యవహారాల విషయంలో అత్యంత నిరాశాజనకంగా వుంది.

మెరుగైన సర్వీసులు అందించకపోతే వినియోగదారుడు బిఎస్ఎన్ఎల్ దగ్గర వుండడు. వినియోగదారుడు కాస్త డబ్బు ఎక్కువైనా మంచి సర్వీసును కోరుకుంటాడు. ప్రైవేటు టెలికాం కంపెనీలు దొంగచాటు ఛార్జీలు వసూలు చేస్తాయని తెలిసినా, వాటిపైనే వినియోగదారుడు మొగ్గు చూపడానికి కారణం మెరుగైన సేవలు అందించడమే. బిఎస్ఎన్ఎల్‌లో సేవలు మెరుగ్గా లేకపోవడానికి పై స్థాయి అధికారుల అలసత్వమే ప్రధాన కారణం అయితే మారిన పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఉద్యోగులలో కూడా పనివిధానంలో మార్పు రావాల్సిన అవసరం వుంది.

ఇందువల్లనే సర్వీసుల మెరుగుదల కోసం, అధికారులలోని అవినీతిని అంతమొందించడం కోసం బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యమించాలనీ, అందుకోసం ఒక ఆందోళనా కార్యక్రమాన్ని రూపొందించాలని సర్కిల్ యూనియన్‌ని కోరుతూ ఈ సర్కిల్ కార్యవర్గం తీర్మానిస్తోంది.

## ప్రతికూల పరిస్థితులలో - అత్యంత అనుకూల వేతన ఒప్పందం సాధించిన బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర శాఖకు అభినందనలు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ, బిఎస్ ఎన్ఎల్‌లోని అధికారుల వేతన సవరణ ఉత్తర్వులు వెలువడిన తర్వాత బిఎస్ఎన్ఎల్‌లోని నాన్ ఎగ్జిక్యూటివ్‌ల నుండి వేతన సవరణకై ఒత్తిడి పెరిగింది. బిఎస్ ఎన్ఎల్ సంస్థ స్థితిగతులు సానుకూలంగా లేకపోయినా, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు మంచి వేతనాలు సాధించాలనే కృత నిశ్చయంతో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ముందుకు సాగింది. సెంటర్ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ట్రేడ్ యూనియన్ (సిపిఎస్‌టియు) పిలుపు మేరకు బిఎస్ ఎన్ఎల్ ఉద్యోగులకు వేతనాల అమలుకు కృషి చేయాలని బిఎస్ఎన్ఎల్ఇయు నిర్ణయించుకుంది. వివిధ పిఎస్‌యుల ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల వేతనాల విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో మనకు వర్తించే విషయాలను చేర్చి మేనేజ్‌మెంటుకు మెమొరాండం సమర్పించడంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ అశోకబాబు గారి కృషి శ్లాఘనీయం. వేతన సవరణ కాలపరిమితి 5 సం॥లు వుండాలనీ, ఇంక్రిమెంట్లు బేసిక్ పే పై పర్సంటేజి రూపంలో వుండాలని, అధికారులకు వేతన సవరణ జరిగిన తర్వాతనే, నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు వేతన సవరణ అధికారులతో సమానంగా సాధించాలన్న సిపిఎస్‌టియు పిలుపు అమలుకు బిఎస్ఎన్ఎల్ఇయు కృషి చేసింది. వేతన చర్చలు ప్రారంభమైన తర్వాత మేనేజ్‌మెంటు నుండి అంత సానుకూల స్పందన రాలేదు. ఈ పరిస్థితులలో ఉద్యోగులు నష్టపోయినా ఫరవాలేదు, వేతన ఒప్పందం వల్ల బిఎస్ ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ లాభం పొందకూడదనే ఏకైక లక్ష్యంతో మేనేజ్‌మెంటుతో చేయి కలిపిన గుర్తింపులేని యూనియన్లు మేనేజ్‌మెంటు ఏది ఇస్తానంటే దానికే ఒప్పుకుంటామన్న పద్ధతిలో రాతపూర్వక లేఖలు కొన్ని ఇచ్చి తమ నైజాన్ని బయట పెట్టుకున్నాయి. 30% ఫిట్‌మెంట్ వుండాలంటే 10 సం॥ల కాలపరిమితి వుండాలని మేనేజ్‌మెంట్ పట్టుబట్టింది. దాంతో రెండు రోజుల సమ్మె సైతం చేయాల్సి వచ్చింది. సమ్మెను భగ్నం చేసేందుకు అటు మేనేజ్‌మెంట్, ఇటు గుర్తింపులేని యూనియన్లు ప్రయత్నించాయి. అయినా సమ్మె విజయవంతమయింది. గుర్తింపు యూనియన్‌తో సంబంధం లేకుండా, మేనేజ్‌మెంట్ డైరెక్టుగా ఉద్యోగులకు విజ్ఞప్తి లేఖలు పంపాయి. వేతన స్కేళ్ళ స్పాన్ 12 సం॥లు చాలు అని గుర్తింపులేని యూనియన్లు మేనేజ్‌మెంట్‌కు లేఖ రాశాయి. వేతన చర్చలలో ఒక దశలో 18 సం॥లకు అంగీకారం కూడా కుదిరింది. అయినా కనీసం 21/22 సం॥లు స్పాన్ లేకపోతే స్టాగ్నేషన్లు వస్తాయని సవివరంగా మేనేజ్‌మెంట్‌కు చెప్పి లొంగివచ్చేలా చేసి స్పాన్‌ను పెంచుకోగలిగాం.

అధికారులతో సమానమైన ఫిట్‌మెంట్ 30% సాధించగలిగాం. అధికారులకు ఎప్పుడు వేతన సవరణ జరిగితే అప్పుడు నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు వేతన సవరణ జరిగేలాగు, 10 సం॥ల కాలపరిమితి అన్న పదం వేతన ఒప్పందంలో లేకుండా బిఎస్ఎన్ఎల్ఇయు చేయగలిగింది. 78.2% డి.ఎ. మెర్జరు పై కూడా అధికారులకు ఎప్పుడు ఇస్తే అప్పుడు ఇస్తామని మేనేజ్‌మెంట్ ఒప్పుకుంది. సాంవత్సరిక ఇంక్రిమెంటు 3%, స్కిల్ అప్‌గ్రెడేషన్ అలవెన్సు 2%, పర్సంటేజి రూపంలో వుండటంవల్ల ఉద్యోగులకు మంచి వేతన పెరుగుదల వుంటుంది. అలవెన్సులు అధికారులకు పెంచలేదు. అయినా నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు కొన్ని అలవెన్సులు 50%, కొన్ని అలవెన్సులు 75% పెంచబడ్డాయి. వీటిపై తిరిగి చర్చలు 1.1.2012న వుండేలా ఒప్పందం చేసుకోగలిగాం. వీటన్నిటికంటే ముఖ్యంగా వేతన ఒప్పందం కుదరటానికి ముందే 6వ వేతన సంఘం పెన్షను విషయంలో ఇచ్చిన ఉత్తర్వులైన డిసిఆర్‌జి 10 లక్షలకు పెంపు, 20 సం॥ల తర్వాత పూర్తి పెన్షను గ్రేడ్-4 ఇంక్రిమెంటు పై కూడా పెన్షనరీ బెనిఫిట్లు, 27.2.2009 నుండి హెచ్ఆర్ఎ చెల్లింపు సాధించగలిగాం. ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల వేతన సవరణ ఉత్తర్వులతో పాటు, కాంట్రాక్టు కార్మికుల వేతన సవరణకు ఉత్తర్వులు 6.5.2010న ఇవ్వబడ్డాయి. వీటి అమలుకు మనం కృషి చేయాల్సి వుంది.

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర శాఖ వ్యూహాత్మక, ఎత్తుగడల వల్ల, అధ్యయన స్ఫూర్తి వల్లనే, బిఎస్ఎన్ఎల్ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నా మంచి వేతన ఒప్పందం సాధ్యమయ్యింది. ఈ విజయం సాధించడంలో కా॥ అశోకబాబుగారి కృషి, శ్రమ బహుధా ప్రశంసనీయం. మంచి వేతన ఒప్పందం సాధించడంలో కృషి చేసిన కేంద్ర యూనియన్‌కు, ప్రత్యేకించి మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించి వేతన సవరణలో కీలక పాత్ర పోషించిన కా॥ అశోకబాబుగారిని బిఎస్ ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సర్కిల్ వర్కింగ్ కమిటి అభినందిస్తూ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదిస్తోంది.

## కేంద్ర జాతీయ యూనియన్లు, పారిశ్రామిక ఫెడరేషన్లు పిలుపు ఇచ్చే జాతీయ పోరాటాలకు మద్దతు

నయా ఉదారవాద, సరళీకరణ విధానాలను వేగంగా అమలుచేస్తున్న యుపిఏ-2 ప్రభుత్వ విధానాల వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని మనం గమనించాల్సి వుంది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వ్యాపారవర్గాలకు, విదేశీ కంపెనీలకు అనుకూలంగా ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల వల్లనే ధరల పెరుగుదల సంభవిస్తోంది.

ఇదే తరుణంలో ప్రభుత్వం లాభాలు ఆర్జించే ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణను 10 నుండి 49% వరకు చేపట్టాలని నిర్ణయించింది. ఈ రకంగా లభించే ఆదాయంతో రెవెన్యూ లోటును భర్తీ చేసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవలి 3జి స్పెక్ట్రమ్, బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ యాక్సెస్ స్పెక్ట్రమ్ వేలం ద్వారా 35,000 కోట్లు ఆదాయాన్ని ప్రభుత్వం ఆర్జించగా, లక్ష కోట్లకు పైగా ఆదాయం లభించింది. ఈ లైసెన్సులకై బిఎస్ఎన్ఎల్ దాదాపు 10,186 కోట్లు 3జి లైసెన్సు కోసం, 8,300 కోట్లు బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ యాక్సెస్ కోసం చెల్లించాలి. అయితే ఈ మొత్తాల చెల్లింపు రద్దు కోరమని యూనియన్ డిమాండ్ చేస్తుండగా, మేనేజ్‌మెంట్ హడావుడిగా ఈ మొత్తాన్ని చెల్లించింది.

కార్మికుల, ఉద్యోగుల ఉద్యమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఈ అణచివేత వల్ల ఎక్కువగా అసంఘటిత కార్మికులు నష్టపోతున్నారు. వామపక్షాల బలంతో నడచిన యుపిఏ-1 ప్రభుత్వం ఇంత నిరంకుశంగా వ్యవహరించడం సాధ్యం కాలేదు. అయితే ఈ అణచివేతను తగు విధంగా ఎదుర్కొనే పోరాటాలను మనం మరింత తీవ్రతరం చేయాల్సి వుంది.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జాతీయ యూనియన్లు, ఫెడరేషన్లు ఇచ్చిన అన్ని పోరాట కార్యక్రమాలలో పాల్గొని ఐక్య ఉద్యమస్ఫూర్తిని పెంపొందించడంలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ముందడుగులో వుంది. ఈ వైఖరిని కొనసాగిస్తూ 15 జులై 2010న న్యూఢిల్లీలో జరుగబోయే జాతీయ కన్వెన్షనులో తీసుకోబోయే నిర్ణయాలు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ అమలుచేస్తుందని, జాతీయ సమ్మెలో సైతం పాల్గొంటుందనీ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సర్కిల్ కార్యవర్గం తీర్మానిస్తోంది.

## భోపాల్ దుర్ఘటన - గుణపాఠాలు నేర్చుకోని ప్రభుత్వాలు

3.12.1989న భోపాల్‌లో యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలో జరిగిన గ్యాస్ దుర్ఘటనలో దాదాపు 5 లక్షల మంది వివిధ వ్యాధుల పాలై ఆరోగ్య సమస్యలకు గురికాగా దాదాపు 25,000 మంది మరణించారు. అమెరికాకు చెందిన యూనియన్ కార్బైడ్ కంపెనీకి చెందిన వారీస్ అండర్సన్ దీనికి ఛైర్మన్. దాదాపు 25 సంవత్సరాల సుదీర్ఘ విచారణ తర్వాత ఇటీవలనే ఈ దుర్ఘటనపై కోర్టు ఇచ్చిన తీర్పు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. కోర్టు ఈ తీర్పులో నిందితులకు కేవలం రెండు సంవత్సరాల జైలుశిక్ష, మరియు కొన్ని వేల రూపాయల జరిమానా విధించి సరిపెట్టింది. యూనియన్ కార్బైడ్ ఛైర్మన్ అండర్సన్‌ను కేవలం పోలీసు స్టేషనులోనే బెయిలు ఇచ్చి అదే విమానంలో తిరిగి అమెరికాకు పంపారని వార్తలు వస్తున్నాయి. ఈ కేసులో బాధితులైన లక్షలాదిమందికి దాదాపు 750 కోట్లు నష్టపరిహారంగా చెల్లించడానికి యూనియన్ కార్బైడ్ కోర్టు బయట ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా యూనియన్ కార్బైడ్‌కి 700 కోట్లు వచ్చాయి. ప్రపంచంలోనే అతి కొద్ది నష్టపరిహారంలో బయటపడ్డ కేసుగా ఇది పేరు పొందింది.

దీనిద్వారా మనం తెలుసుకోవాల్సిన మరో విషయం ఏమిటంటే అణువిద్యుత్ ఒప్పందాలు కుదుర్చుకున్న భారత ప్రభుత్వం అణువిద్యుత్ ప్లాంట్లలో ఏదైనా ప్రమాదం జరిగినా అమెరికా కంపెనీలపై ఎలాంటి చర్య చేపట్టకూడదని అణువిద్యుత్ ఒప్పందంలో క్లాజులు రాసుకున్నాయి. రష్యా ప్రభుత్వం ఇలాంటి క్లాజులేవీ లేకుండానే అణు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి అంగీకరించింది. ఒకవేళ అణువిద్యుత్ ప్లాంట్లలో ప్రమాదం సంభవిస్తే భూపాల్ గ్యాస్ దుర్ఘటన కంటే కొన్ని వేల రెట్లు ప్రమాదం సంభవిస్తుంది. అయినా సరే ప్రభుత్వం ఇట్టి ప్రమాదకరమైన, ప్రాణాంతకమైన షరతులకి ఒప్పుకుంటుందంటే ఎంతగా సామ్రాజ్యవాద శక్తులకు లొంగిపోయిందో అర్థమవుతుంది. ఒక వ్యక్తిని చంపితేనే మరణశిక్ష విధించే కోర్టులు 25,000 మంది మరణానికి మరియు కొన్ని లక్షలమంది అనారోగ్యానికి కారణమైన వ్యక్తులకు రెండు సంవత్సరాల శిక్ష విధించడానికి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ యూనియన్ సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తోంది. దరిమిలా అణు ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తోంది.

## జాయింట్ యాక్షన్ కమిటీ మీటింగులో తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు

21.6.2010న జరిగిన జాతీయ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు ఏకగ్రీవంగా తీసుకొన బడ్డాయి. బిఎస్ఎన్ఎల్ పట్ల ప్రభుత్వం, మేనేజ్ మెంట్ తీసుకొంటున్న ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా, జరిగే పరిణామాలను దేశవ్యాప్తంగా ప్రజ లకు, మరియు ఉద్యోగులకు తెలియపర్చి జాగృతం చేసే లక్ష్యంతో ఈ నిర్ణయాలు తీసుకొనబడ్డాయి. ప్రైవేటు టెలికాం కంపెనీలు, వ్యాపారం బాగా వుండే సర్కిళ్ళలో మాత్రం 3జి స్పెక్ట్రమ్‌ను, మరియు బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ యాక్సెస్ స్పెక్ట్రమ్‌ను వేలంలో దక్కించుకొని ఐదు/ఆరువేల కోట్ల రూపాయలు మాత్రమే వీటి కోసం ఖర్చు చేయగా, వ్యాపారం లాభసాటిగా లేని సర్కిళ్ళను సైతం అధిక ధర లకు బిఎస్ఎన్ఎల్ కొనుగోలు చేయాల్సి వచ్చింది.

10,176 కోట్లు 3జి స్పెక్ట్రమ్ కోసం మరియు బిడబ్ల్యుఎ కోసం 8313 కోట్లు వెరసి దాదాపు 18,489 కోట్లు బిఎస్ఎన్ఎల్ చెల్లించింది. బిఎస్ఎన్ఎల్ వద్ద వున్న రిజర్వు నిధులు 38,000 కోట్లలో నుండి ఈ మొత్తం చెల్లిం చారు. ప్రభుత్వం ఈ స్పెక్ట్రమ్ వేలం ద్వారా 35,000 కోట్లు ఆదాయం ఆశించగా, లక్ష కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. బిఎస్ఎన్ఎల్‌కు ఈ మొత్తం చెల్లించ కుండా వెసులుబాటు కల్పించాలని యూనియన్లు/ అసోసియేషన్లు డిమాండ్ చేయగా, మేనేజ్‌మెంట్ వీటిని ఖాతరు చేయకుండా హడావుడిగా ఈ మొత్తాన్ని చెల్లిం చింది. దీనిపై జెఎసి ఈ క్రింది కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించింది.

1) ప్రధానమంత్రికి 5.7.2010లోపు మూడు లక్షల పోస్టుకార్డులను బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులచే వ్రాసేలాగు చూడటం. ఈ కార్యక్రమం 19.7.2010 వరకు పొడిగించ బడింది.

2) దేశవ్యాప్తంగా స్పెక్ట్రమ్ ఛార్జీల పెంపుపై జాగృతం చేసే నిమిత్తం 'కన్వెన్షన్ల' నిర్వహణ.

3) 21.7.2010న ఢిల్లీలో 'జాతీయ కన్వెన్షన్' నిర్వహణ జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులకు ఆహ్వానం.

4) దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలలో 21.7.2010 లోగా కన్వెన్షన్ల ఏర్పాటు.

5) జిల్లా స్థాయి నుండి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటుకు కృషి.

## బిఎస్ఎన్ఎల్ పై మరో భారం ప్రైవేటు టెలికాం కంపెనీలకు వెసులుబాటు

ఫిబ్రవరి 2010న డిపార్టుమెంట్ ఆఫ్ టెలికాం, టెలి కాం కంపెనీలు చెల్లించాల్సిన స్పెక్ట్రమ్ యూసేజి ఛార్జీ లను 2% వరకు పెంచుతూ నిర్ణయించింది. ఈ పెరుగు దల ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలులోకి వచ్చింది.

అయితే ప్రైవేటు టెలికాం కంపెనీలు ఈ పెంపు దలను సవాలు చేస్తూ టెలికాం డిస్ప్యూట్స్ సెటిల్‌మెంట్ & అప్పిలేట్ ట్రిబ్యునల్ (టిడిఎస్ఎటి)లో అప్పీలు చేసుకున్నాయి. టిడిఎస్ఎటి, పై ఉత్తర్వు అమలును నిలుపుదల చేస్తూ 'స్టే' ఉత్తర్వులు ఇచ్చింది. దాంతో ప్రైవేటు టెలికాం కంపెనీలు పాత స్పెక్ట్రమ్ యూసేజీ ఛార్జీలనే చెల్లిస్తున్నాయి.

అయితే ప్రభుత్వరంగ సంస్థ అయిన కారణంగా బిఎస్ఎన్ఎల్, టిడిఎస్ఎటికి అప్పీలు చేయలేదు. ఈ కారణంగా బిఎస్ఎన్ఎల్ పెంచిన స్పెక్ట్రమ్ యూసేజి ఛార్జీలనే చెల్లిస్తోంది. ఈ రకంగా బిఎస్ఎన్ఎల్ 800-1000 కోట్లు ఎక్కువ ఛార్జీలు చెల్లిస్తోంది.

ప్రభుత్వరంగ సంస్థ అయిన కారణంగా టిడి ఎస్ఎటికు బిఎస్ఎన్ఎల్ అప్పీలుకు వెళ్ళలేదు కనుక టిడిఎస్ఎటి ఇచ్చిన స్టేను బిఎస్ఎన్ఎల్‌కు కూడా వర్తింప జేయాలని కోరుతూ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కులదీప్ గోయల్, డిఓటి సెక్రటరీకి ఒక లేఖ రాశారు.

ఈ విషయంలో డిఓటి ఇంకా స్పందించలేదు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఈ అంశాన్ని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రాజా దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించవలసిందిగా కోరింది.

## వేతన సవరణ ఉత్తర్వులు

### సవరించిన వేతనాలపై లీవు ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించాలని మేనేజ్‌మెంట్ ఇచ్చిన ఉత్తర్వులు

## OFFICE ORDER (No. 12 of 2010)

**File No. 1-18/2010-PAT (BSNL)** **Dated 23-06-2010**

**Sub: Payment of leave encashment on revised pay to Non-Executives Employees w.e.f.01.01.2007.**

The pay of Non executive employees has been revised w.e.f. 1.1.2007 vide this Office Order No. 1-16/2010-PAT(BSNL) dated 7.5.2010. The case for grant of encashment of leave to Non-executive employees on cessation of service due to superannuation/resignation on revised pay has been considered by this office.

2. It has been decided with the approval of the competent authority that payment of encashment of Earned Leave to Non-executive employees on retirement/resignation may be made on their revised IDA pay w.e.f. 1.1.2007.

3. The lumpsum cash payment will be only to the extent of 300 days of earned leave in case of superannuation and 150 days in case of cessation of service due to resignation from service, including the number of days for which encashment was availed along with LTC. The existing method of calculation for encashment earned leave on retirement/resignation will remain unchanged.

4. Errors and Omissions occurred while calculating the arrears therein are subject to rectification and correction. Over payments made, if any, shall be recovered, as per rules.

5. Hindi version will follow.

**(Sheo Shankar Prasad)**
Asst. General Manager (Pers.V)
Tel.No. 23037475

---

### టిఎస్ఎమ్‌గా పనిచేసిన ఉద్యోగులు వారియొక్క టిఎస్ఎమ్ సర్వీసు వివరాలను హెచ్‌ఆర్ఎమ్ఎస్ ప్యాకేజీలో ఉండేలా చూడాలని గత కొంతకాలంగా యూనియన్ పోరాడుతోంది. ఆయా ఉద్యోగులు తమ టిఎస్ఎమ్ సర్వీసు వివరాలను ఈ లెటరులో తెలియజేసిన విధంగా ఐటి సర్కిల్‌కి పంపేలా చూసుకోవాలి

**No. TA/STA/HRP/2008/DDOs/112** **Dated 20-07-2009**

**Sub: TSM Service of Regular employees inclusion in HR Package - Reg.**

It came to the notice of Circle that due to the non-availability of past TSM service of Regular Employees in HR Package, it is becoming problem for final with draw of GPF amount for the employees.

It this matter the IT Circle has been requested to provide appropriate field in HR Package.

Meanwhile to overcome this problem of the GPF final withdraw, the **"TSM Service entry date" of Regular employees (RMs, TMs, Gr-D and other similar cadres) if they served as TSM prior to regularization according to the Service Records may be forwarded to IT Circle for updating in the HR Package through Backend.**

Sending to the IT Circle may be done through 'HELP DESK' provised in HR Package or Mailing to 'hrm@bsnl.co.in' or Faxing to '620-27443101 / 9".

I am directed to provide you the above information.

**Sub-Divisional Engineer (HR)**
for CGMT A.P. Circle, Hyderabad-1

## బిఎస్ఎన్ఎల్ కార్పొరేటు ఆఫీసు ఉత్తర్వు నెం. 1-16/2010-పిఏటి (బిఎస్ఎన్ఎల్) తేదీ 30.6.2010న సవరించిన వేతనాలపై వడ్డీతో కూడిన అడ్వాన్సుల ఎలిజిబిలిటీని తెలియజేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు

**Sub: Eligibility criteria for interest bearing advances on revised IDA pay w.e.f. 1.1.2007.**

Sir,

Consequent to revision of pay of Board and below Board level executives vide this Office Order No.1-50/2009-PAT(BSNL) dated 5.3.2009, and Non-executives vide this Office Order No.1-16/2010-PAT(BSNL) dated 7.5.2010. w.e.f. 1.1.2007, the matter relating to interest bearing advances granted to BSNL employees has been considered by this office.

2. The eligibility criteria and quantum of advances will be determined with reference to revised pay as under:

| Advance Type | Pay Eligibility Criteria (IDA) | Amount of Advance |
|---|---|---|
| House Building Advance | No pay limit | 34 times of the revised pay or Rs.7.50 lacs or cost of the house or repaying capacity, whichever is less. However, the cost of ceiling should not exceed 134 times of revised basic pay subject to a minimum of Rs.7.5 Lakh and a maximum of Rs.30 Lakh. |
| Motor Car Advance | Basic Pay of Rs. 34570 & above | On the 1st occasion - Rs. 1,80,000/- or 11 months basic pay +DP or the price of the car whichever is less. |
| | | On the 2nd occasion - Rs. 1,60,000/- or 11 months basic pay +DP or the price of the car whichever is less. |
| Personal Computer Advance | Basic Pay of Rs. 34570 & above | Rs.80.000/- on the 1st occasion and Rs.75,000/- on second subsequent occasions or the anticipated price of the computer (excluding custom duty, if any), whichever is less. |
| | Basic Pay of Rs. 15,150 & above | Rs. 30,000 or actual price whichever is less |
| Motor Cycle Advance | Basic Pay of Rs. 15,150 & above | On the 1st occasion - Rs. 30,000 or 6 months pay or the anticipated price of the vehicle whichever is less. On the second/subsequent occasion Rs. 24,000 or 5 months pay or anticipated price whichever is less. |

3. The other existing terms and conditions in respect of these advances will remain unchanged. The revised eligibility criteria will be effective from the date of issue of this letter.

4. Hindi version will follow.

Yours faithfully
Sd/-

**(Sheo Shankar Prasad)**
Asst. General Manager (Pers.V)
Tel.No. 23037475

## సవరించిన వేతనాలపై ట్రాన్స్‌ఫర్ గ్రాంటును సవరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు

# OFFICE ORDER (No. 13 of 2010)

**No. 1-10/2010-PAT (BSNL)/Comp.Trans.Grant** **Dated 01.07.2010**

**Sub: Payment of Composite Transfer Grant on revised pay in respect of all employees working in BSNL.**

The issue of payment of Composite Transfer Grant on revised pay has been under consideration in this office, subsequent to revision of pay of the Executive and Nonexecutive employees in IDA pay scales w.e.f. 1.1.2007 and un-absorbed officers (deputationists/deemed deputationists) in CDA pay scales we f 1.1.2006.

2. The approval of the Board of Directors of BSNL is. hereby, conveyed for payment of Composite Transfer Grant subject to other regulatory conditions applicable in this case in respect of following categories of employees on their revised basic pay w.e.f dates mentioned below:

(a) From 01.09.2008 in respect of un-absorbed employees working on deputation/ deemed deputation basis in BSNL

(b) From 27.02.2009 in respect of absorbed or directly recruited executive employees of BSNL.

(c) From 07.05.2010 in respect of absorbed or directly recruited non-executive employees of BSNL.

3. The payment of composite transfer grant will be admissible subject to following:-

(i) The Composite transfer grant may be equal to one months revised basic pay in the case of transfer involving a change of station located at a distance of more than 20 km from each other.

(ii) In cases of transfer to stations which are located at a distance of less than 20 kms from the old station and of transfers within the same city, one third of the above composite transfer grant will be admissible provided a change of residence is actually involved.

(iii) Where husband and wife both are working in BSNL and the transfer of both of them takes place within six months but the transfer of husband/wife takes place after 60 days of the transfer of the spouse, fifty percent of the transfer grant on transfer shall be allowed to the spouse transferred later. No transfer grant shall be admissible to the spouse transferred later, in case both the transfers are ordered within 60 days The existing provisions shall continue to be applicable in case of transfers after a period of six months or more Other rules precluding transfer grant in case of transfer at own request or transfer other than in public interest, shall continue to apply unchanged in their case.

4. While making payment of above Allowance to the Executive employees, who are drawing pay in IDA scales, the concerned DDO/paying authority will ensure that payment of all allowances and perks, which are within the limit of 50% of the basic pay, should not exceed the maximum ceiling of 50% of the basic pay of the concerned executive in terms of DPE OM dated 26.11.2008. The list of allowances, which are outside the purview of 50% of the basic pay, is given in Para 10(i) of DPE OM dated 26.11.2008

5. Error and Omissions occurred while calculating the arrears therein are subject to rectification and correction. Over payments made if any shall be recovered as per rules

6. Hindi version will follow.

Sd/-

**(Harsh Vardhan Singh)**

Dy. General Manager (Estt.)

Tel.No.: 237151655

# పత్రికలలో టెలికాం

టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా 11.5.2010న జారీచేసిన 2జి స్పెక్ట్రమ్ అలాట్‌మెంట్ మరియు ధరలకు సంబంధించిన రికమెండేషన్లపై బిఎస్ఎన్ఎల్ ధ్వజమెత్తింది.

ఈ రికమండేషన్ల ఆధారంగా బిఎస్ఎన్ఎల్ వద్ద నుండి 2.4MHz స్పెక్ట్రమ్‌ను తిరిగి తీసుకోవాల్సిందిగా ట్రాయ్ రికమెండ్ చేసింది. బిఎస్ఎన్ఎల్ దగ్గర 12.4MHz స్పెక్ట్రమ్ వుందని ట్రాయ్ పేర్కొంటుండగా, తన వద్ద (బిఎస్ఎన్ఎల్ వద్ద) 7.6MHz స్పెక్ట్రమ్ మాత్రమే వుందని బిఎస్ఎన్ఎల్ పేర్కొంటోంది.

ప్రైవేట్ టెలికాం ఆపర్లేకు అనుకూలంగా ట్రాయ్ ఇలాంటి నిర్ణయం తీసుకుందనీ, బిఎస్ఎన్ఎల్‌కు వ్యతిరేకంగా ఆర్థికంగా నష్టపర్చడానికి ఇలాంటి నిర్ణయం తీసుకుందనీ బిఎస్ఎన్ఎల్ విమర్శించింది.

టెలినార్, ఎస్‌టెల్ మరియు డాటాకామ్ లాంటి కొత్త ప్రైవేటు టెలికాం ఆపరేటర్లకు స్పెక్ట్రమ్ అలాట్ చేయడానికే ట్రాయ్ ఇలాంటి నిర్ణయం తీసుకుందని బిఎస్ఎన్ఎల్ పేర్కొంది. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ ట్రాయ్ పై ఫిర్యాదు చేసింది.

## బెస్ట్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీసు అవార్డు గెల్చిన బిఎస్ఎన్ఎల్

బిజినెస్ న్యూస్ ఛానల్ సిఎన్‌బిసి ఆవాజ్ 28.6.2010న నిర్వహించిన 'వినియోదారుల అవార్డు 2010'లో టెలికాం రంగంలో 2009 సంవత్సరానికిగాను బిఎస్ఎన్ఎల్ 'బెస్ట్ ప్రిఫర్డ్ బ్రాడ్‌బ్యాండ్' అవార్డు గెల్చుకుంది. అత్యుత్తమ సెల్ కంపెనీగా 'ఎయిర్‌టెల్' అవార్డు గెల్చుకుంది. బ్రాడ్‌బ్యాండ్ రంగంలో ల్యాండ్‌లైన్ల ద్వారా ఎడిఎస్ఎల్ సాంకేతిక పరిజ్ఞానంలో అత్యంత వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్‌ను బిఎస్ఎన్ఎల్ అందజేస్తోంది. నీల్సన్ ఓ ఆర్‌జి కంపెనీ ద్వారా దేశవ్యాప్తంగా సిఎన్‌బిసి ఆవాజ్ ఛానల్ జరిపిన సర్వే ద్వారా గత ఆరు సంవత్సరాలుగా ఈ అవార్డులు అందజేస్తున్నారు. బిఎస్ఎన్ఎల్ మరింత మెరుగ్గా సేవలు అందించి మరిన్ని అవార్డులు సాధించాలనీ, దేశంలోనే నెంబర్ 1 కంపెనీగా అవతరించాలని కోరుకుందాం.

## 2జి స్పెక్ట్రమ్ లైసెన్సులు, ఇతర అంశాలపై నిర్ణయాధికారం ఇకపై గ్రూప్ ఆఫ్ మినిష్టర్లకు అప్పగింత, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రాజా అధికారాలకు కత్తెర

వివిధ టెలికాం కంపెనీలు చేసిన కంప్లైంట్స్ ఆధారంగా 11.5.2010న టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా స్పెక్ట్రమ్‌ను ఎలా కేటాయించాలి, ధర ఎలా నిర్ణయించాలి, మేనేజ్‌మెంట్ ఎలా చేయాలి లాంటి అంశాలపై వివిధ ప్రతిపాదనల్ని తయారుచేస్తూ తన రికమెండేషన్లను ప్రకటించింది.

గతంలో నవంబరు 2007 సంవత్సరంలో 2జి స్పెక్ట్రమ్ విషయంలో కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ రాజా 2001నాటి ధరకే వివాదాస్పద రీతిలో లాస్ట్‌డేట్ నిర్ణయించి లక్ష కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడినట్లు ఆరోపణలు రావటం, దానిపై సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్ మరియు సిబిఐ దర్యాప్తుకు ఆదేశించడం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి 2జి స్పెక్ట్రమ్ లైసెన్సులు, అలాట్‌మెంట్ లాంటి అంశాలన్నీ గ్రూప్ ఆఫ్ మినిష్టర్ల ఆధ్వర్యంలోనే జరగాలని నిర్ణయించారు. దీని వల్ల కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రాజా అధికారులకు కొంత మేర కత్తెర వేసినట్లయింది.

## బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల 'డిజిగ్నేషన్స్' మార్పుపై 29.6.2010న సమావేశం

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బిఎస్ఎన్ఎల్‌లోని ఉద్యోగుల డిజిగ్నేషన్స్ పేర్లని మార్చాలన్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్‌కు అనుగుణంగా 29.6.2010న మేనేజ్‌మెంట్‌తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ ఈ క్రింది కొత్త డిజిగ్నేషన్స్ సూచించింది.

రెగ్యులర్ మజ్దూర్ - టెలికాం అసిస్టెంట్; టెలికాం మెకానిక్ - టెలికాం టెక్నిషియన్; సీనియర్ టిఓఏ - టెలికాం ఎగ్జిక్యూటివ్; టిటిఏ - జూనియర్ ఇంజనీర్.

అయితే ఎన్‌టిపిసిలో ప్రస్తుతం అమలులో వున్న కొన్ని డిజిగ్నేషన్స్‌ని మేనేజ్‌మెంట్ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనల్ని బిఎస్ఎన్ఎల్ఇయు తిరస్కరించింది. చర్చలు కొనసాగుతాయి.

Printed and Published by J. Sampath Rao on behalf of BSNL Employees Union, A.P. Circle, Room No.207, Triveni Complex, 1st Floor, Abids, Hyderabad-01. Ph.: 040 2475 4896 and Printed by him at Sri Lipi Graphics Web & Offset Printers, Shop # 179, Sri Krupa Market, Malakpet, Hyderabad - 500 036. Phone No. 040 2455 2129
No. K-3164/Press-SB/151/08, Dated 23-6-2009